ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 కనిష్ఠం 24.5





మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



ఖాకీల తీరు మారేనా?

- ఏసీబీ దాడులు ఒకవైపు.. సస్పెన్షన్లు మరోవైపు
- అయినా మారని పోలీసుల తీరు
- సివిల్, భూతగాదాలు, వడ్డీ వ్యాపారాలలో ఆగని జోక్యం
- పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసుకూ ఓ రేటు!
- పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటేనే జంకుతున్న సామాన్యుడు
- పోలీసు ఉన్నతాధికారులు వేటువేస్తున్నా కానరాని మార్పు

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు రక్షకులుగా ఉండాల్సిన ఖాకీలే భక్షకులుగా మారి వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు పోలీసు శాఖకు మాయని మచ్చగా తయారవుతున్నాయి. ఇటీవల కామారెడ్డి కోర్టు కానిస్టేబుల్ కోర్టు ఆవరణలోనే లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటనతో పాటు నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుళ్లు అవినీతికి పాల్పడినట్లు తేలడంతో సీపీ సాయి చైతన్య వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లోని కానిస్టేబుల్ గంగాధర్‌పై అధిక వడ్డీకి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలపై కేసులు నమోదు అయ్యాయి. ఇలా ఒకవైపు ఏసీబీ దాడులలో పోలీసులు పట్టుబడటం మరోవైపు వ్యాపారాలు, వేధింపులు, అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్లు జరుగుతున్నా.. పోలీసులలో మాత్రం మార్పు రావడం లేదు. జిల్లాలోని పోలీసు కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీసు స్టేషన్‌లలో అవినీతి తంతు జరుగుతోంది. సామాన్యుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటే బయపడే పరిస్థితులు ఉన్నాయంటే జిల్లాలో ఖాకీల తీరు ఎలా ఉందో అర్థం అవుతోంది. పోలీసు స్టేషన్‌కు వెళితే చాలు జేబుకు చిల్లు పడే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. కేసు పెడితే ఒకరేటు, రాజీ కుదుర్చితే మరో రేటు అన్నచందంగా పోలీసు స్టేషన్‌లలో వ్యవహారాలు జరుగుతున్నాయి. ఇదివరకు ఎస్సైలకు గన్‌మెన్‌లు, డ్రైవర్లు ఉండగా వారే వ్యవహారాలన్నీ చక్కబెట్టే వారు. కానీ ప్రస్తుతం డ్రైవర్‌లు, గన్‌మెన్‌లు లేకపోవడంతో పోలీసు స్టేషన్‌లలో పనిచేస్తున్న రైటర్ల నుంచి మొదలుకొని కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్ల అందరూ ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. సివిల్, భూ తగాదాలు, ఫైనాన్స్ అంశాలలో పోలీసుల జోక్యం ఉండవద్దనే నిబంధనలు ఉన్నా.. అవేమి పట్టనట్లు పోలీసు స్టేషన్ల ద్వారానే పంచాయతీలను సెటిల్ చేస్తున్న ఘటనలు నిత్యం జిల్లాలో జరుగుతున్నాయి. సీపీగా సాయిచైతన్య బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పోలీసు స్టేషన్ల వారీగా ఆయన సమీక్షలు జరుపుతూ కఠిన చర్యలు తీసుకుంటున్నా పోలీసుల తీరులో మాత్రం ఏమార్పు రావడం లేదు.

అన్ని వ్యవహారాలలో జోక్యం..

జిల్లాలోని ప్రతీ పోలీసు స్టేషన్‌లలో ఒకరిద్దరు కానిస్టేబుళ్లు ఖాకీ చొక్కా మాటున ఇతర వ్యవ హారాలను చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయి. ఎస్సైలు నేరుగా పంచాయితీలు, వసూళ్లలో జోక్యం చేసుకోకపోయినా వారి తరపున ఒకరిద్దరు కానిస్టేబుళ్లు పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రతీ కేసు విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సివిల్, భూ తగాదాలు, భార్య భర్తల పంచాయితీలు, అన్నదమ్ముళ్ల కొట్లాటలు, ఫైనాన్స్ విషయాలు ఇలా ఒక్కటేమిటి పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసుకూ ఒక రేటుకు చొప్పున ఫిక్స్ చేసి వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో మొరం, ఇసుక దందాలు కొన్ని ప్రాంతాలలో యథేచ్ఛగా జరుగుతుండగా వాటిని ఆసరాగా చేసుకొని కొంత మంది కానిస్టేబుళ్లు వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. కోర్టు కేసుల విషయంలోనూ కొంత మంది కానిస్టేబుళ్ల అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అనేక ఆరోపణలు..

ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలో పోలీసు శాఖపై జరుగుతున్న ఏసీబీ దాడులతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్, ఒక కానిస్టేబుల్‌పై కేసులు, ట్రాఫిక్ ఏసీపీ అవినీతి ఆరోపణలపై బదిలీ వ్యవహారాలు ఇవన్నీ ప్రజలలో పోలీసులపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. ఖాకీ చొక్కా వేసుకొని నిజాయితీగా ఉండాల్సిన పోలీసులు అనేక వ్యవహారాలలో తలదూరుస్తున్నారు. తమ చేతిలో లాఠీ ఉంది అనే కారణంగా ప్రతి ఒక్కరూ తమకు బయపడతారనే భ్రమలో కొంత మంది పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పోలీసు శాఖకు అపఖ్యాతిని తెచ్చిపెడుతుంది. మిస్సింగ్ కేసులతో మొదలుకొని ప్రేమ వ్యవహారాలు, కుటుంబ తగాదాలు, ఫైనాన్స్ వ్యాపారాలు ఇలా పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసూ విషయంలో పోలీసు స్టేషన్‌లోని కానిస్టేబుల్‌లలో ఎవరో ఒకరు జోక్యం చేసుకుంటున్నారంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం కనిపించడం లేదు. ఇసుక, మొరం అక్రమ తవ్వకాలు మొదలు కొని ఆయా ప్రాంతాలలో దాబా హోటళ్లు, ఇతర హోటళ్లు ఏ ఒక్క దానిని పోలీసులు వదలడం లేదు. రాత్రి సమయాల్లో ఆలస్యంగా దుకాణాలను తెరిచి ఉంచినా వారిని ఏదోరకంగా ఇబ్బందులు పెడుతూ వారి నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోలీసు స్టేషన్‌లకు వచ్చే పంచాయితీల విషయంలో కొంత మందిని ఏజెంట్లుగా నియమించుకొని సెటిల్‌మెంట్‌లు చేస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పేకాటపై పోలీసు శాఖ సీరియస్‌గా చర్యలు తీసుకుంటున్నా కొంత మంది కానిస్టేబుళ్లు ఈ పేకాటకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలో వడ్డీ వ్యాపారులపై సీపీ సాయిచైతన్య ఉక్కుపాదం మోపిన విషయం మరవకముందే వడ్డీ వ్యాపారాల్లోనూ కొంత మంది కానిస్టేబుళ్లు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

సస్పెన్షన్లు, కేసులు నమోదు అవుతున్నా మారని తీరు..

ఇటీవల నగరంలోని 6వ టౌన్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గజానంద్ జాదవ్‌తో పాటు రుద్రూర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ చిన్నయ్యలపై అవినీతి ఆరోపణలు రాగా సీపీ సాయిచైతన్య వారిని సస్పెండ్ చేశారు. 6వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తు కోర్టు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గజానంద్ జాదవ్ కోర్టులో వివిధ నేరాలకు సంబంధించి క్రైమ్ తాత్కాలిక ప్రాపర్టీ రిలీజ్ కేసులలో పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు చీటీల యాజమాన్యంతో కలిసి 4 నుంచి 5 చిట్టీలు వేసి మోసపూరితంగా తోటి సిబ్బందిని గ్యారంటీలుగా పెట్టి ఆ చిట్టీలను తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గజానంద్ జాదవ్‌పై నగరంలోని 4వటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో సీపీ సస్పెన్షన్ వేటు వేశారు. రుద్రూర్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ చిన్నయ్య నిర్మల్ జిల్లాలో యువకులకు ఆర్మీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లు ఆరోపణలు రాగా సీపీ సస్పెన్షన్ వేటు వేశారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణపై అవినీతి ఆరోపణలు రాగా ఆయనను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. నాలుగైదు రోజుల క్రితం నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో మెండోరాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ కల్వారే గంగాధర్‌పై అధిక వడ్డీలకు డబ్బులు వసూలు చేస్తున్నట్లు రెండు కేసులు నమోదయ్యాయి. నగరానికి చెందిన ఓ మహిళకు 8లక్షలు అధిక వడ్డీకి ఇచ్చి బలవంతంగా ఆమె పేరున ఉన్న ఓపెన్ ప్లాట్‌ను సేల్ డీడీ చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతనిపై రెండు కేసులు నమోదు అయినా ఇంకా శాఖాపరమైన చర్యలు తీసుకోలేదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసుల విషయంలో సీపీగా బాధ్యతలు స్వీకరించిన సాయిచైతన్య సీరియస్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ కొంత మంది పోలీసులు అదే పనిగా నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారాలు, వ్యవహారాలను మాత్రం తగ్గించకపోవడం పోలీసుల తీరును తెలియజేస్తోంది.

ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్వాడి గల్లిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చూపిన వీరత్వానికి ప్రపంచ దేశాలు ఆశ్చర్య పోయాయని అన్నారు. ఆపరేషన్ కాగార్‌తో 2026 మార్చిలోపు దేశంలో నక్సలిజాన్ని నామరూపకంగా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో భారతదేశంలో సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణలో సంగారెడ్డి జిల్లాలో డ్రోన్ పరికరంతో 50 ఎకరాల్లో మహిళలు పొలాలకు స్ప్రే చేసిన విధానం నిదర్శనమన్నారు. వ్యవసాయ డ్రోన్ పరికరాలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని మహిళలను, యువతను వ్యవసాయ రంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. ఖేలో ఇండియా పేరుతో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా జాతీయ, అంతర్జాతీయ ఒలింపిక్ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతూ గొప్ప ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్‌ను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం పాండే, కమల్, కృష్ణ, గోపాల్, వినయ్, ధన్‌రాజ్, మారుతి, జయప్రకాశ్, బాలకిషన్, అశోక్, రఘునాథ్ చౌదరి, శ్రీను, పవన్, సత్యనారాయణ, సుఖిరాజ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ వరం లాంటిది'

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడేలా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకురావడం వారికి వరం లాంటిదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని మానిక్‌భవన్ స్కూల్‌లో ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రవర్ణ పేద మధ్య తరగతి విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియెట్, ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, శ్రీనివాస్, ప్రసాద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలో జిల్లా క్రీడాకారులకు పతకాలు



రిత్వికను అభినందిస్తున్న రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఉమేష్

సుభాష్‌నగర్/నవీపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభను చాటారు. సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్ ఫూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో జిల్లాకు చెందిన క్రీడాకారిణి మిట్టపల్లి రిత్విక సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీలో ప్రతిభకనబర్చి మూడు బంగారు పతకాలను సాధించింది. 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్‌లో బంగారు పతకం, 100, 200 మీటర్లలో బంగారు పతకం సాధించింది. ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రిత్వికను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర స్విమ్మిం గ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి ఉమేష్, ఉపాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గడీల రాములు, కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఖైసర్‌లు అభినందించారు.

పేరుకుపోయిన ధాన్యం కుప్పలు

- అకాల వానలతో ధాన్యానికి మొలకలు వచ్చాయని రైతుల ఆవేదన
- మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వేడుకోలు



7

రోడ్డుకు మోక్షం కలిగేనా?

- కామారెడ్డి-బాన్సువాడ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు, వాహనదారులు



7

వాకింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

8

భూసారం పెంచే పచ్చిరొట్ట

7



కార్యక్రమంలో మాట్లాడుతున్న తపతానంద స్వామి

చిన్ననాటి నుంచే వివేకానంద సాహిత్యాన్ని చదవాలి

- తపతానంద రామకృష్ణ స్వామి
- ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

నిజామాబాద్ కల్చరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే విద్యార్థులు వివేకానంద సాహిత్యాన్ని చదివి స్ఫూర్తిగా తీసుకోవాలని తపతానంద రామకృష్ణ స్వామి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ ఫేస్-2 లోగల రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తపతానంద స్వామి మాట్లాడు తూ.. స్వామి వివేకానంద భారతదేశానికి గర్వించదగిన మహనీయుడు అని ఆయన చూపిన మార్గంలో నడిచి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని అన్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా విద్యార్థులు ఇతర విషయాలను నేర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, రామకృష్ణ సేవ సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్, రామకృష్ణ మఠం మాజీ కన్వీనర్ సూర్యప్రకాశ్, ఉపాధ్యక్షులు యోగా రాంచందర్, కార్యదర్శి గోపాల్, తోట రాజశేఖర్, యువ విభాగ్ కన్వీనర్ వసంత్‌పాటిల్, సభ్యులు దీపక్ నాయక్, వినోద్, స్వరూప్, నర్సయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

కోటగిరి, మే 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. రుద్రూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రైడ్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డు కారాదన్నారు. విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందన్నారు. సమాజంలో ఉన్న వివక్షలను ఎదుర్కొవాలన్న, వివక్షలను రూపుమాపాలన్న విద్య తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రతిభగల విద్యార్థులకు పేదరికం అడ్డు కాకూడదని వారి ప్రతిభను వెలికి తీసి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు రైడ్స్ తరఫున ప్రోత్సహకాలు అందిస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్ని అయిన సాధించవచ్చని పేర్కొన్నారు. రైడ్స్ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి, రైడ్స్ కమిటీ అధ్యక్షులు కృష్ణ, వెంకటేశ్వర్ రావు దేశాయ్, కిషోర్, మాజీ సర్పంచ్ శేఖర్, శ్రీనివాస్, సాయన్న, సంధ్యారాణి, పద్మజ, రాంరాజ్ పాల్గొన్నారు.

అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై ఉండదా?

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆర్మూర్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాలకు ధాన్యం ఇతర వ్యవసాయ ఉత్పత్తులు తడిసిపోతు న్నా పట్టించుకోవడం లేదని అసమర్థ ప్రభుత్వంగా మారింద న్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నారని వాస్తవానికి రైతులకు చేసిందేమిలేదని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా రెండుకూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. సీనియర్ మంత్రులు ఉన్నప్పటికీ పరిపాలన చేయడం చేతకాకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా ప్రభుత్వం మాటలాపి చేతల్లో చూపించాలని కోరారు. రాహుల్‌గాంధీ దేశ భద్రత విషయంలో సైన్యాన్ని చులకనగా మాట్లాడడం తగదన్నారు. రాజకీయాలు పార్టీల వరకే ఉండాలని దేశ భద్రత విషయంలో అందరు కలిసి రావాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నూతుల శ్రీనివాస్, జెస్సు అనిల్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తిలో శత చండీయాగం



పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, తదితరులు

రెంజల్, మే 25 (ఆంధ్రజ్యోతి): కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రంనందు అయోధ్య సీతారాం త్యాగి మహరాజ్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు శత చండీయాగం, భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన శత చండీయాగంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఉమ్మి బీజేపీ అభ్యర్థి మారుతీరావు కాలే శత చండీయాగంలో పాల్గొని యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. కాశీ, అయోధ్య నుండి వచ్చిన వేద పండితులు యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలంత సుఖ శాంతులతో ఉండాలని శత చండీయాగంతో పాటు శ్రీమత్ భగవద్గీత్ కథ కార్యక్రమాన్ని కందకుర్తి త్రివేణి సంగమం క్షేత్రం నందు నిర్వహించడం సర్వ మానవళికి ఉపయోగకరమని ఈ యాగంలో పాల్గొనడం భగవత్ కార్యమేనని ఎమ్మెల్యే అన్నారు. వివిధ వేద పండితుల ఆశీర్వచనంతో శత చండీయాగంలో పాల్గొన్న ప్రజలందరు అత్యంత పవిత్రమైన త్రివేణి సంగమంలో శత చండీయాగం, శ్రీమత్ భగవద్గీవత్ గీత నిర్వహించడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవడానికి ఈ ధర్మకార్యం ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో నడిచినప్పుడే దైవ చింతన అవలంబింపబడుతుందన్నారు. అనంతరం పురాతన శివాలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాం త్యాగి మహరాజ్, గోపాల్ దాస్ జాజు పరివార్, రమేష్, యోగేష్, గోవింద్, రమేష్, సురేష్, అనిల్ పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన అభ్యర్థులు

ముగిసిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 10.30ల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష నేపథ్యంలో అభ్యర్థులు ఉదయం నుంచే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకున్నారు. దీంతో పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థుల సందడి కనిపించింది. మొత్తం పరీక్షకు 332 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 302 మంది హాజరుకాగా 30 మంది గైర్హాజరయ్యారు.



ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరుపుతున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్, మే 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజారాం కాలనీలో శ్రీ శివపంచాయతన శివాలయంలో ఆదివారం ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. 18వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయంలో సుప్రభాత సేవ, మండపారాధన శివపార్వతులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టూరు ఆనంద్, ప్రధాన కార్యదర్శి అలిశెట్టి నారాయణ, కోశాధికారి గట్ల శ్రీనాథ్, శెట్‌పల్లి రఘు, చందన్‌స్వామి, రవి, రమేష్, గంగాధర్, పూజార్లు ప్రభాకర్‌శర్మ, కిశోర్ శర్మ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



విద్యార్థులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

ఆర్మూర్ రూరల్ , మే 25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజులుగా నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. శిక్షణ శిబిరంలో విద్యార్థులకు శాస్త్రీయ సంగీతం, చిత్రలేఖనం, నృత్యం, ఎంబ్రైడింగ్, తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహు మతు లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారాం, హెచ్ ఎం శ్రీనివాస్, ఏపీసీ చైర్‌పర్సన్ పర్వీన్ సుల్తానా, ఉపా ధ్యా యులు లక్ష్మణ్, గంగారాం, భాజన్న, శిక్షకులు ముత్యం, స్నేహ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

మాక్లూర్, మే 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూండ్ల లింగుబాయి రూ. 26500లు, గూండ్ల పెద్దన్న రూ.14000వేలు, అర్గుల సత్యనారాయణ రూ. 48వేలు, కల్లెడ సాయన్నకు రూ. 9500 వేలు ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆర్మూర్ నియోకవర్గ ఇంచార్జి వినయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదివారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవిప్రకాష్, చిన్న, మహేష్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

నందిపేట : మండల కేంద్రంలో ఆదివారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నడ్కుడ నర్సయ్యకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.60 వేల చెక్కును పంపిణీ చేశారు. పెద్దోల్ల బుచ్చెమ్మకు రూ.48వేల చెక్కును అందజేశారు. సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు జమిల్, చిన్నయ్య, ఎడ్డిగారి నిఖిల్, మంతెన చిన్నయ్య, క్యాతం చిన్నయ్య, ప్రభుదాస్, దశరత్, సందీప్ ఉన్నారు

'పేద విద్యార్థులను చదువుకు దూరం చేయొద్దు'

ఆర్మూర్ టౌన్, మే 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలను ఎత్తివేయడం సరికాదని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దల నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల ద్వారా వేలాదిమంది పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య అందుతుందని, కార్పొరేట్, ప్రైయివేట్ కళాశాలలో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న సందర్భంలో పేద విద్యార్థులకు గురుకులాలు ఎంతో ఆసరగా ఉన్నాయని గురుకులాలు ఎత్తి వేయడంతో పేదవిద్యార్థులు చదువుకు దూరం అవుతారని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి గురుకులాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేదంటే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

రెండు సెల్‌ఫోన్‌ల అప్పగింత

ఆర్మూర్ టౌన్, మే 25(ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల పోయినటువంటి రెండు మొబైల్‌ఫోన్‌లను అప్పగించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ఆదివారం తెలిపారు. బాధితుడు మహేష్, ఆదిత్యాల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ఫోన్‌లను సేకరించి బాధితులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రమదానం

ఆర్మూర్ రూరల్, మే 25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణ, పరిసరా ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు ప్రశాంత్, సుంకె నిశాంత్, రాజ్‌కుమార్, సాయికిరణ్, బోజన్న, మధుసుదన్, రాకేష్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

జక్రాన్‌పల్లి , మే 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పడకల్ గ్రామంలో ఆదివారం స్వేరో విక్టరీ డేను నిర్వహించారు. అనంతరం ఇంటర్, పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులను స్వేరో రాష్ట్ర నాయకుడు సాయి మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో స్వేరో నాయకులు ఆశన్న, సంజీవ్, ప్రసాద్, గణేష్, సౌందర్య, మనిదీప్, సురేష్, యశ్వంత్ పాల్గొన్నారు.

సాలూర విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు

బోధన్‌రూరల్,మే25(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ ఫలితాలలో సాలూర విద్యార్థి సత్తాచాటారు. సాలూర మండలం ప్రజ్ఞశ్రీ విద్యా సంస్థ విద్యార్థి చరణ్ తేజకు పాలిటెక్నిక్ పరీక్ష ఫలితాలలో 120 మార్కులకు గాను 110మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 249వ ర్యాంకు సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ లత రాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం పాఠశాలలో చరణ్ తేజకు అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఉత్తమ ర్యాంకులు సాధించాలని అభినందించారు.

వెల్మల్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నందిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్మల్ గ్రామంలో ఆదివారం సిమెంట్ రోడ్డు పనులను నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ప్రారంభించారు. ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కృషితో ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందన్నారు. దీంతో ఆ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మించనున్నారు. సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జి రాజేందర్, కిసాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేష్, సురేష్, శ్రీధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో హాజరైన పూర్వ విద్యార్థులు



ముప్కాల్‌లో..

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు

ఆర్మూర్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని భార్గవి విద్యానికేతన్ హైస్కూల్ 1998-1999 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆర్మూర్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌గౌడ్, రాములు, జగదీశ్వర్, భైరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, ప్రదీప్, సుదర్శన్, భూమేశ్వర్‌లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉత్సహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో..

ముప్కాల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆయా ప్రాంతాలలో వృత్తిలో, వ్యాపార ఉద్యోగాలలో స్థిరపడిన విద్యార్థులు ఒకచోట కలిసి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువ, మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు లక్ష్మరెడ్డి,లింబన్న,ముత్తెన్న, పాల్గొన్నారు.

పొతంగల్‌లో ..

కోటగిరి: పొతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2010-11 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించిన ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అందరు తమ పాత మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు పాపారావు, మైసయ్య, నరేష్ కుమార్, విజయలక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్‌రూరల్: పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా ఈ యేడాది పదవి వివరణ చేయుచున్న ప్రస్తుత డిగ్రీ లెక్చరర్ శ్రీదేవిని విద్యార్థులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒక చోట కలవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. చిన్ననాటి నుండి కలిసి ఉన్న విద్యార్థులు 10వ తరగతి తర్వాత వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ విద్యార్థులను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, శర్మ, మంద జోతిన్, ఆరీఫోద్దీన్, నరేందర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో ..

రెంజల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008-09బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులను సన్మానించి వారి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 17సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మళ్లీ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదివిన విద్యార్థులందరు ఒక చోటుకు చేరుకుని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతకు ముందు చదివిన పాఠశాలలోని తరగతి గదిలో కూర్చుని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి రోజంత ఆనంద ఉత్సవాల్లో మునిగి తేలారు. 17ఏళ్ల తమ జీవితంలో జరిగిన మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు. 2008-09 బ్యాచ్ విద్యార్థుల జ్ఞాపకార్థం పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, విద్యార్థులు షబ్బీర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పొతంగల్‌లో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ



డొంకేశ్వర్‌లో ముదిరాజ్‌ల బోనాల ఊరేగింపు



మెండోరలో..

డొంకేశ్వర్, మే 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు నిర్వ హించారు. ముదిరాజ్‌లు ఇంటికొక్క బోనం ఎత్తుకొని డప్పు వాయిద్యా లతో ఊరేగింపుగా బయల్దేరి మహిళలు, యువకులు పెద్దమ్మతల్లికి బోనాలు సర్పించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులను చెల్లించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమ నుషులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

మెండోర : ప్రజలను సల్లంగా చూడు పెద్దమ్మతల్లి అంటూ ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని వినతి

ఆర్మూర్ టౌన్, మే 25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్‌లో రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి ఆదివారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ పట్టణం దినదినానికి విస్తరిస్తున్నందున మున్సిపల్ పరిధిలో రెండు జాతీయ రహదారులు ఉన్నాయని పట్టణానికి, రూరల్‌కు కలిపి ఒకేస్టేషన్ ఉండడం వల్ల ఇబ్బందులు కలుగు తున్నాయని అన్నారు. శాంతి భద్రతల పరంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణ పరంగా రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా ప్రభుత్వాల వద్ద పెండింగ్‌లో ఉంటూ వస్తుందని ఇప్ప టికైనా రూరల్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ పెద్దలను ఒప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూషన్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

వేసవి శిక్షణ భవిష్యత్తుకు ఉపయోగం : డీఈవో



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి

జక్రాన్‌పల్లి , మే 25(ఆంధ్రజ్యోతి): వేసవిలో నేర్చుకున్న శిక్షణ క్రీడలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. జక్రాన్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడల శిక్షణ తరగతులు ముగిసాయి. ఈ కార్యక్రమానికి డీఈవో అశోక్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం డీఈవో అశోక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు లింగన్న, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు గోపి, ప్రధాన కార్యదర్శి రవి, ఎడ్జిక్యుటివ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, శ్రీనివాస్, ముత్యంరెడ్డి, యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయన్న, బాబులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బోధన్‌రూరల్: విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఎంతగానో దోహదపడతాయని బోధన్ మడల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. ఆదివారం బోధన్ అర్బన్ మరియు రూరల్ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 10నుండి నిర్వహించినటువంటి సమ్మర్‌క్యాంప్ ఆదివారంతో ముగిసిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్‌క్యాంప్‌లో విద్యార్థులు నేర్చుకున్నటువంటి క్రీడలు, కరాటే భవిష్యత్‌లో బాలికల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొనుటకు ఉపయోగపడతాయన్నారు. డ్రాయింగ్ ద్వారా రంగులపైన అవగాహన, డ్రాయింగ్ ద్వారా మ్యాప్‌లు, చిత్రాల ద్వారా మరెన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. సంగీతం ద్వారా ఉల్లాసం, ఆహ్లాదం కలుగుతుందన్నారు. నృత్యం ద్వారా మానవ శరీరంలోని అన్ని అవయవాలు కలిగి బద్ధకం లేకుండా నిత్యం ఉత్సాహంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అశోక్ కుమార్ రోడే, డ్రాయింగ్ టీచర్ అవంతి, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, డ్యాన్స్ మాస్టర్ శ్రీకాంత్, సీఆర్‌పీ బాబు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



క్షేమంగా ఉన్న తల్లిబిడ్డలు

కోటగిరి,మే25(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని హంగర్గ గ్రామానికి చెందిన చంద్రకళ అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మహిళ ప్రసవించింది. ఆడబిడ్డకు జన్మనివ్వడంతో తల్లిదండ్రులు క్షేమంగా ఉన్నారని 108సిబ్బంది తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఎంటీ నాగరాణి, పైలెట్ సాయిలును కుటుంబసభ్యులు అభినందించారు.

వీధి కుక్కల దాడిలో జింక మృతి



సోంపూర్‌లో మృతిచెందిన జింక

కోటగిరి,మే25(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో ఆదివారం వీధి కుక్కల దాడిలో ఓ జింక మృతి చెందింది. సోంపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో జింక మేత మేస్తుండగా వీధి కుక్కలు జింకను తరిమాయి. గ్రామ సమీపంలో జింకపై దాడి చేయడంతో జింక మృతి చెందింది. స్థానికులు గమనించి వీధి కుక్కలను తరిమి వేశారు. ఈ విషయాన్ని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ బీట్ ఆఫీసర్ వందన ఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

లింగమయ్య గుట్టలో హోమం



హోమం నిర్వహిస్తున్న మహరాజ్

నవీపేట,మే25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట శివాలయంలో ఆదివారం మహ మృత్యుంజయ హోమం నిర్వహించారు. శని త్రయోదశిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య గుట్ట ఆలయ వ్యవస్థాపకులు శ్రీ సిద్దేశ్వర మహరాజ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా సైడ్‌వాల్స్



పచ్చల నడ్కుడ పెద్దవాగు బ్రిడ్జిపై విరిగిన సైడ్‌వాల్స్

వేల్పూర్, మే 25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ భీమ్‌గల్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో జాన్కంపేట్, పచ్చలనడ్కుడ గ్రామాల వద్ద పెద్దవాగు బ్రిడ్జి సైడ్‌వాల్ విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ప్రతీరోజు కొన్ని వందల సంఖ్యలో అన్ని రకాల వాహనాలు ప్రయాణించే ఈ బ్రిడ్జిపై విరిగిన సైడ్‌వాల్ వద్ద ప్రతీ వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన నిండుప్రాణాలు గాలిలో కలిసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇటీవల ఈ బ్రిడ్జి సైడ్‌వాల్ వద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ బ్రిడ్జిలో కొన్ని సైడ్‌వాల్స్ విరిగిపోగా తూతూ మంత్రంగా సైడ్‌వాల్ మరమ్మతులు చేశారు. కాగా మరోచోట కొంత సైడ్‌వాల్స్ విరిగిపోయి సంవత్సరాలు గడుస్తున్న మరమ్మతులు చేపట్టడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విరిగిన సైడ్ వాల్ స్థలంలో నాణ్యతతో కూడిన సైడ్‌వాల్స్ బిగించి ప్రమాదాలు జరు గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

'కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బోధన్‌రూరల్, మే25(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం పట్టణంలోని మహలక్ష్మి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పట్టణం, మండలం, సాలూర మండల కార్యకర్తలు, ఇతర మండలాలల కార్యకర్తలు హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు హజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, దాము తదితరురులు పాల్గొన్నారు.

మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా శౌకతుల్ ఎన్నిక

నందిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్త బైపాస్ రోడ్డులో ఉన్న ఏ-1 ఫంక్షన్ హాలులో ఆదివారం ముస్లీం మైనార్టీ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా శౌకతుల్ భారీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సయ్యద్ జమీల్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు ఎంఎంసీ అధ్యక్షులుగా ఉన్న అహ్మద్ ఖాన్ పదివి కాలం ముగి యడంతో ఎన్నికలు నిర్వహించారు. ఎంఎంసీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శౌకతుల్ బారీ, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జమీల్‌ను ముస్లీం పెద్దలు, నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు.

భర్త చేతిలో భార్య హత్య

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): భర్త చేతిలో భార్య మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి నిజామాబాద్ నగరంలో చోటు చేసుకుంది. నగరంలోని ఆర్యనగర్‌కు చెందిన నరేష్, నిఖితలు భార్యాభర్తలు. కులవృత్తి చేసే కాసారం నరేష్‌కు అతని భార్యకు మధ్య ఇటీవల కాలం లో గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి ఇద్దరు గొడవ పడగా ఆవేశంతో నరేష్ భార్య నిఖితపై చేయి చేసుకున్నాడు. కింద పడిన నిఖిత(40) అపస్మారక స్థితికి చేరుకోగా ఆస్పత్రికి తరలించారు. పరీక్షిం చిన వైద్యులు అప్పటికే మృతిచెందిందని నిర్ధారించారు.

కరెంటు షాక్‌తో నాలుగు పాడి గేదెల మృతి

ఆర్మూర్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఆదివారం రైతు జనార్దన్ గౌడ్‌కు చెందిన నాలుగు పాడి గేదెలు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాయి. ఘటనా స్థలాన్ని జిల్లా పశువైద్యాధికారి రోహిత్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన

కోట్లు వెచ్చించి.. పెంచిన చెట్లు నేలపాలు

● న్యావనంది నుంచి గడ్కోల్ మత్తడి వంతెన వరకు నరికివేతకు గురవుతున్నచెట్లు ● పట్టించుకోని అధికారులు

సిరికొండ మే 25 (ఆంధ్రజ్యోతి): అడవులు తరిగి పోతున్నందున గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటించింది. నేడు అవి పెరిగి తమ పంట చేలకు నష్టం వాటిల్లుతుందని భావించిన కొంతమంది రైతులు చెట్లను నరికి వేస్తున్నారు. దీనిని చూసి అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల రాజుల సొమ్ము రాళ్ల పాలయినట్లు ప్రజల సొమ్ముల మట్టి పాలయ్యిందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. చెట్లు వుంటేనే క్షేమమని, చెట్లు లేకుంటే మానవ మనుగడ సాధ్యం కాదని కాదని చెప్పుకునే రోజులు పోయి చెట్లు లేకుంటే మాకు మేలు జరుగుతుందని నేడు కొంతమంది రైతులు, అక్రమార్కులు బావిస్తున్నారు. జిల్లాలోని సిరికొండ మండలం అడవులకు పెట్టింది పేరు. కానీ నేడు అడవులు తరిగిపోయి రాబోయే తరం అడవుల గురించి కథలు చెప్పుకోవడమే కాని వారికి అడవులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితిఏర్పడుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారు.



రైతులు నిప్పు పెట్టడంతో ఎరుపు రంగులో మారిన చెట్టు



న్యావనంది-సిరికొండ మధ్యలో యూరియా వేయడం వల్ల ఎండిపోయిన చెట్టు

మాయమవుతున్న హరితహారంలో నాటిన చెట్లు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కామారెడ్డి - భీమ్‌గల్ రోడ్డుపై న్యావనంది క్రాస్ రోడ్డు నుంచి గడ్కోల్ మత్తడి వంతెనకు ఇరువైపులా సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటిన చెట్లు నాలుగైదేళ్లలో ఏపుగా పెరిగాయి. రోడ్డున వెళ్లే వాహన చోదకులకు, ప్రయాణికులకు ఎంతో ఆహ్లాదాన్ని పంచాయి. రాను రాను తమ పంటలకు నష్టం వాటిల్లుతుందని భావించిన రైతులు చెట్లను నరికి వేశారు. చెట్లను నేరుగా నరికివేస్తే ప్రశ్నిస్తున్నారని బావించిన కొందరు రైతులు చెట్ల మొదట్లో గుంతలు తవ్వి యూరియాను పోయడం వల్ల అవి ఎండి పోతున్నాయి. ఎండిన తర్వాత వాటిని రైతులు నరికి వేస్తున్నారు. మరికొందరు రైతు లేమో పొలం గట్లపై చెత్తను కాలబెడుతున్నామని చెబుతూ నిప్పు పెట్టడం వల్ల చెట్లు కాలిపోతున్నాయి. కాలిపోయిన ఎండిన తర్వాత తమ పని కానిస్తున్నారు. చెట్ల విలువ తెలియకనా లేక అన్నీ తెలిసి ఎందుకు ఈ చెట్లు అని నరికివేస్తున్నా రా అని పర్యవేరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు. నాటిన చెట్లు మాయమవు తున్న అధికారులు తమకేమి తెలియదన్నట్లు మిన్నకుండి పోతున్నారు.





భీమ్‌గల్ రోడ్డు కిరువైపుల ఏపుగా పచ్చగా పెరిగిన చెట్లు

చెట్లను నరికి వేయడం ఆందోళన కరం..

చెట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిసి కూడ నరికివేస్తు న్నారంటే చాలా బాదకరమని పలువురు ఆందోళన చెందుతున్నారు. చెట్లు వుంటేనే క్షేమంగా ఉంటామని, వర్షాలు కురువాలంటే చెట్లే కారణమని భావిస్తున్న వారు చెట్లపై మమకారం చూపకుండా నరికి వేయడం బాధాకరమని చెట్లను ప్రేమించే వారు అభిప్రాయపడుతున్నారు. చెట్లను పెంచకపోయిన పర్వాలేదు కాని ప్రభుత్వం నాటించిన చెట్లనయిన కాపా డాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను నరికివేయకుండా ఉన్న వాటిని కాపాడాలని ప్రజలు, పర్యవరణ వేత్తలు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా చెట్లను నాటించడానికి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, నాటిన వాటిని నరివేతకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడ వద్దని ప్రజలు కోరుతున్నారు.



మొలకెత్తిన ధాన్యం దృశ్యం

బ్రాహ్మణ్‌పల్లి సింగిల్ విండో పరిధిలో

పేరుకుపోయిన ధాన్యం కుప్పలు

● ధాన్యానికి మొలకలు వచ్చాయని రైతుల ఆవేదన

● మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల వేడుకోలు

జక్రాన్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మాన్‌పల్లి సింగిల్ విండో పరిధిలో ధాన్యం కొనుగోళ్లు భారీవర్షాల కారణంగా నిలిచి పోయాయి. బ్రాహ్మాణ్‌పల్లి విండో పరిధిలో రోడ్లవెంట ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడంతో వారం రోజుల నుంచి భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మొలకలు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని రైతులు నానా కష్టాలు పడుతూ ఆరబెడుతున్నారు. తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొను గోలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పం దించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



బ్రాహ్మణ్‌పల్లి రోడ్డు వెంట పేరుకుపోయిన ధాన్యం కుప్పలు

నత్తనడకన వరి కొనుగోలు కేంద్రాలు

● పగబట్టిన ప్రకృతి ● దిగులు చెందుతున్నరైతన్నలు



జుక్కల్, మే 25 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటే అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కేంద్రం నిర్వాహకులు రైతులు దిగులు చెందిన తమకు ఇబ్బంది లేదంటూ నత్తకు నడక నేర్పుతున్న విధంగా కొనుగోలు కేంద్రాల పరిస్థితి ఉంది. వడ్లు కాంట పెట్టండి సారూ.. లారీలు తెప్పించండి సారూ.. అని రైతులు అధికారుల కాలు పట్టుకున్న అధికారులు కనికరించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు కండె వల్లూరు, బస్వాపూర్ రహదారిపై వరి కుప్పలు తడిసి ముద్దయినాయి. రైతులు అధిక పెట్టుబడులు పెట్టి ఆరు గాలం శ్రమించి పంట పండించి కోత కోసి ధాన్యం కొనండి సారు అంటే కొనడం లేద ని రైతులు ప్రతీరోజు భయం గుప్పిట్లో రోజులు గడుపుతున్నారు. జుక్కల్ మం డలంలో పనిచేసే అధికారులు జిల్లా అధికారుల నిఘా లేకపోవడంతో అధికారు లకు తమకు ఎవరు ఏమన్నారు అని దీమాతో అధికారులు విధి నిర్వహణలో ప్రేక్షక పాత్ర అవలంభిస్తు న్నారు. ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగం పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యం కుప్పలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరారు. అధికారులు త్వరలో స్పందించకపోతే రైతులంతా ఐక్యమత్యంగా ఉండి కలెక్టర్ వద్ద ధర్నాలు చేస్తామని రైతులు డిమాండ్ చేశారు.



కందేవల్లూరు గ్రామం వద్దరోడ్డుపై తడిసిన వరి ధాన్యం కుప్పలు

ఈ రోడ్డుకు మోక్షం కలిగేనా?

● కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలు ● ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు



కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై గుంతలు పడిన దృశ్యం



చెట్టును కాల్చిన దృశ్యం



గాంధారి, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్న ఈ రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదు. కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రోడ్డుపై బీటీ రోడ్డు ధ్వంసమై గుంతలు పడటంతో ప్రతీరోజు ప్రజలు ఈ రోడ్డుపై వెళ్లాలంటే నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాంధారి మండల కేంద్రం నుంచి తిమ్మాపూర్, పోతంగల్ కుర్దు రోడ్డు మొత్తం గుంతలమయమై ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గుంతలో పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిమ్మాపూర్ పొతంగల్ కుర్దు గ్రామం వరకు ప్రధాన రహదారిపై బీటీ లేకపోవడంతో గుంతలు ఎక్కువై వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. అయినా ఇటువైపు కన్నెత్తి ఆర్అండ్‌బీ అధికారులు చూడటం లేదన్న వాదనలు వినిపిస్తు న్నాయి. గుంతలలో తాత్కాలిక మరమ్మతులు చేయాల్సి ఉన్న కనీసం వాటిలో ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుకు ప్యాచ్ వర్క్‌లు చేసిన ఎంతో కొంత ఇబ్బందులు తగ్గుతాయి. కానీ ఈ రోడ్డును ఎవరు పట్టించుకునే నాథుడే లేరని అర్థమవుతుంది. ఇదే రహదారిపై కొందరు దర్జాగా రోడ్డును తవ్వి పైప్‌లైన్ల పేరిట గుంతలు చేస్తుండటంతో రోడ్డు మరింత ధ్వంసమవుతుంది. సదరు అధికారుల అనుమతి ఉంటేనే రోడ్లను తవ్వాలి కానీ అధికారులు ఇటు వైపు రాకపోవడంతో ఇదే అదునుగా భావించి రోడ్లను కొందరు యథేచ్ఛగా తవ్వి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు తాత్కాలిక మరమతులు చేసి కామారెడ్డి బాన్సువాడ రోడ్డుపై రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారిపై వృక్షాలను కాల్చుతున్న గుర్తుతెలియని వ్యక్తులు

గాంధారి మండలంలోని కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బాన్సువాడ వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల పెద్దపెద్ద వృక్షాలను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చుతూ ధ్వంసం చేస్తున్నారు. కానీ అటవీశాఖ అధికారులు కానీ ఆర్అండ్‌బీ అధికారులు కానీ ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వం మొక్కలను పెంచి పెద్ద చేయాలని చూస్తే ఇక్కడ కొందరు వాటిని నేలమట్టం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



అన్నారంలో మొలకలు వచ్చిన సజ్జ పంట

మొలకలు వస్తున్న పంటలు

డొంకేశ్వర్, మే 25 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు అల్లాడు తున్నారు. డొంకేశ్వర్ మండలం గాదేపల్లి, నడ్కుడ, సిర్పూర్ తదితర గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు సజ్జ, నువ్వుపంటలు తడిసి పోయాయి. పంటలు పూర్తిగా రంగుమారి మొలకలు వచ్చాయి. వాటిని చూస్తూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. వర్షం నుంచి రక్షణగా టార్పలిన్ కవర్లు వేసి పంటలను కాపాడుకుంటున్నారు. అధికారులు కొనుగోలు త్వరగా చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు.



గాదెపల్లిలో మొలకలు వచ్చిన ధాన్యం

భూసారం పెంచే పచ్చిరొట్ట

● పచ్చిరొట్ట సాగుతో రసాయనిక ఎరువుల మోతాదు తగ్గుదల

ఆర్మూర్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం పెరిగిపోవ డంతో భూసారం తగ్గిపోయి రైతులకు పెట్టుబడి భారం అధికమవుతుంది. దీంతో పర్యావరణ కాలు ష్యం ఏర్పడి భూమి తన సహజత్వాన్ని కోల్పోయి రానురాను సాగుకు యోగ్యం కాకుండా పోయే పరి స్థితులు వచ్చే అవకాశం ఉంది. భూమి సారవం తం కావాలంటే తప్పనిసరిగా సేంద్రీయ ఎరువులైన పశువుల పేడ, కోళ్ల, గొర్రె మేకల ఎరువులు, వర్మి కంపోస్టు లాంటి ఎరువులు వాడితే నేలకు జవసత్వాలు అంది పంట దిగుబడులు వస్తాయి. పశు వులు తగ్గిపోవడంతో పశువుల ఎరువులు కొరతగా ఉన్నాయి. సేంద్రీయ ఎరువుల లభ్యత తక్కువగా ఉండడంతో ఇలాంటి పరిస్థితుల్లో రైతులు పచ్చిరొట్టే సాగుకు మక్కువ చూపుతున్నారు. ఖరీఫ్ సాగు నకు ముందు పచ్చిరొట్ట పంటసాగు చేసి పూత దశకు వచ్చిన సమయంలో భూమిలో కలియదున్నుతారు. పచ్చిరొట్ట సాగువల్ల నేల కోతకు గురికాకుండా ఉంటుంది. పచ్చిరొట్టగా జీలుగ, జనుము, పిల్లపెసర, అలసంద, మినుము, పెసరలాంటి పప్పుధాన్యాలను సాగు చేస్తూ రైతులు ప్రయోజనం పొందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జీలువ విత్తనాలను సబ్సిడిపై అందజేస్తున్నారు.

రసాయన ఎరువులు తగ్గి పెట్టుబడి ఆదా..

ఖరీఫ్‌లో పచ్చిరొట్ట సాగుచేస్తే రైతులకు రసాయనిక ఎరువుల మోతాదు వాడకం తగ్గి పెట్టుబడిలో ఎంతో కొంత ఆదా అవుతుంది. ఖరీఫ్‌కు ముందుకు పచ్చిరెట్టె సాగుచేసి సుమారు 50, 55 రోజుల్లో పూతదశలో భూమిలో కలియదున్నడం వల్ల పచ్చిరొట్టే ఎరువు నేలకు ఆరోగ్యాన్ని ఘణనీయంగా మెరుగుపరుస్తుంది. కీలకమైన పోషకాలను అందించడంతో నేల నిర్మాణాన్ని మెరుగుపరుస్తుంది. నీటి సంరక్షణ ద్వారా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తెగుళ్ల, కలుపు మొక్కలను నియంత్రించడానికి సహయపడుతుంది. నేల స్వభావానికి అనుకులంగా పచ్చిరొట్ట ఎరువు సాయంతో భూమిని సారవంతంగా మార్చవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. పచ్చిరొట్ట భూమికి రక్ష. నేలలో లభ్యం కాని రూపంలో ఉన్న అనేక పోషకాలను లభ్యరూపంలోకి మారుస్తుంది.

పచ్చిరొట్ట ప్రయోజనాలు..

సేంద్రీయ ఎరువుల లభ్యత తక్కువగా ఉన్న ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట వాడకం వల్ల భూమిలో సేంద్రీయ కార్బణం పెరగడమే కాకుండా భౌతిక స్థితిగతులు మారుతాయి. భూమి గుల్లబారి నీరు నిలుస్తుంది. సూక్ష్మజీవులు పెరగడానికి పచ్చిరొట్ట ఉపయోగపడు తుంది. రసాయనిక ఎరువుల వాడకం మోతాదు తగ్గి సాగుఖర్చులు ఆదా అవుతాయి. అంతేకాకుండా వాతావరణ కాలుష్యం తగ్గించినవారమవుతాం. పచ్చిరొట్ట వల్ల చీడ, పీడల బెడద తగ్గుదల కన్పిస్తుంది. సేంద్రీయ కర్బణం బాగుపడుతుంది. పచ్చిరొట్టే ఎరువులు వాడడం వల్ల భూమికి నత్రజని, భాస్వరం, పోటాష్ అందుతుంది. వీటితో పాటు సూక్ష్మ పోషకాలు పంటకు అందుతాయి. రసాయనిక ఎరువులు వాడడం వల్ల నేల సారం తగ్గి పోవడమే కాకుండా భూమి, నీరు, వాతావరణం కలుషితం అవుతున్నాయి. నేల సారం పెంపొందించడానికి పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగపడడంతో పాటు పంటల దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయదారులు సూచిస్తున్నారు.



పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ సాగు చేస్తున్న రైతులు (ఫైల్)



యోగాసనాలు చేస్తున్న దృశ్యం



సూర్య నమస్కారాలు చేస్తున్న యోగా వారియర్స్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● నిత్యకృత్యంలా యోగా

● అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వారియర్స్ బృందం

బాన్సువాడ టౌన్, మే 25 (ఆంధ్రజ్యోతి): యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం. నిద్రలేమి, మానసిక సమస్యలతో పాటు ఎన్నో రుగ్మతలు యోగాతో దూరమవుతాయని నమ్మకం. అంతేకాకుండా బీపీ, గుండె సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరంలో మంచి మార్పులు సంభవిస్తాయి. నేటి సమాజంలో చాలా మంది కూర్చుని పనిచేసే వారే ఎక్కువగా కనిపిస్తుంటారు. ఇలా పని చేసే వారికి నడుము నొప్పి, స్పాండి లైటిస్, మెడ నొప్పులతో బాధపడుతుంటారు. కానీ యోగా చేయడం వల్ల ఎలాంటి సమస్యలు ధరిచేరవని బాన్సువాడ యోగా వారియర్స్ బృందం నిరూపిస్తుంది.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

శారీరక ఆరోగ్యం: యోగా చేయడం వల్ల శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు. రకతపోటును తగ్గించడమే కాకుండా హృదయ సంబంధిత రోగాలను తగ్గించడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

మానసిక ఆరోగ్యం: యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆందోళన, నిద్రలేమి సమస్యలు లేకుండా చేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది.

జీవనశైలి: జీవనశైలిలో భాగమై ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడంలో యోగా ఎంతగానో దోహదపడుతుంది. మనస్సును ప్రశాంతపరుస్తుంది.

బాన్సువాడలో యోగా వారియర్స్ బృందం

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా బాన్సువాడ పట్టణంలో యోగా వారియర్స్ బృందం మొదలైంది. ఐదుగురితో ప్రారంభమైన వారియర్స్ బృందం నేడు 42 మందితో కొనసాగుతుంది. ప్రతీ రోజు 38 మంది వరకు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు యోగా చేస్తారు. యోగాసానాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ప్రతీ నెల 100 యోగా ఫండ్ జమ చేసి అవసరమైన సామాగ్రిని తీసుకుంటుంటారు.

కంపు కొడుతున్న ఎగ్జిబిషన్

● సరైన నిర్వహణ లేక ముక్కు మూసుకుంటున్న జనం ● మౌలిక సౌకర్యాలు కరువు



ఎగ్జిబిషన్ ఎదుట చిత్తడిగా మారిన దృశ్యం



ఎగ్జిబిషన్‌లో ఒకచోట వేసిన చెత్తాచెదారం

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సరైన నిర్వహణ లేక వచ్చిన వారు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవిలో పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆహ్లాదాన్ని పొందేందుకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకుల లోపం వల్ల కంపు కొడుతుంది. ఎగ్జిబిషన్ వైపు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఉంది. ప్రస్తుతం కరోనా మళ్లీ విజృంభిస్తున్న తరుణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన ఎగ్జి బిషన్ నిర్వాహకులు గత 20 రోజులుగా ఎగ్జిబిషన్‌లో పేరుకుపోయిన చెత్తను ఒకేచోట ఉంచడంతో దుర్గంధం వెదజల్లుతూ అక్కడికి వచ్చే వారిని ఇబ్బందులకు గురిచేస్తుంది. టిక్కెట్ రేట్లను ఏడాదికి ఏడాదికి పెంచుతున్న నిర్వాహకులు ప్రజలకు మాత్రం సౌకర్యాలు కల్పించడం లో విఫలమవుతున్నారు. పార్కింగ్ కోసం సపరేట్ చార్జీలు వసూలు చేస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీ రెండు, మూడు రోజులుగా కురిసిన వర్షానికి చిత్తడిగా మారిన గ్రౌండ్‌ను మాత్రం బాగు చేయలేదు. దీంతో ఎగ్జిబిషన్‌కు వచ్చే ప్రజలు బురదలోనే వెళ్లవల్సిన పరిస్థితి ఉంది. ఎగ్జిబిషన్‌లో కనీస వసతులు లేవనే ఆరోపణలు ఉన్నాయి. కనీసం మంచినీరు కూడా నిర్వాహకులు ఏర్పాటు చేయలేదు. నిత్యం చెత్తను నగర పాలక సంస్థ ద్వారా తరలించే అవకాశం ఉన్నా అక్కడే 20 రోజులుగా జమ చేసి ఉంచడంతో దుర్గంధంతో ఆ ప్రాంతం అంతా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. నిత్యం వందలాది మంది పాలిటెక్నిక్ మైదానంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకింగ్ చేస్తుంటారు. పేరుకు పోయిన చెత్తతో వచ్చిన దుర్గంధంతో వాకింగ్ సైతం చేయని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని, ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు ఎగ్జిబిషన్‌ను శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

సాయి మెస్‌లో అగ్ని ప్రమాదం



నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బస్టాండ్ సమీపంలో గల సాయి మెస్, టిఫిన్ సెంటర్‌లో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకోగా ఆ ప్రాంతం అంతా పొగతో నిండిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో టిఫిన్ సెంటర్‌లో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదానికి సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కొనసాగుతున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు నిర్వహించిన గణితం, జువాలజీ, హిస్టరీ పేపర్-1 పరీక్షకు మొత్తం 7044 మంది హాజరుకావాల్సి ఉండగా 6654 మంది హాజరుకాగా 390 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30ల నుంచి 5.30 వరకు నిర్వహించిన గణితం, జువాలజీ, హిస్టరీ పేపర్-2 పరీక్షకు మొత్తం 3531 మంది హాజరుకావాల్సి ఉండగా 3413 మంది హాజరుకాగా 118 మంది గైర్హాజరయ్యారు. డీఐఈవో రవికుమార్ ఉదయం 6, మధ్యాహ్నం 4 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా ఎలాంటి మాస్ కాపీయింగ్ కేసు నమోదు కాలేదు.

నిజామాబాద్ అర్బన్ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని కోటగల్లిలో గల జంపాల చంద్రశేఖర్ ట్రస్ట్ గ్రంథాలయంలో జరిగింది. అధ్యక్షుడిగా రణం రవీందర్‌గౌడ్ 15 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా బూస రవికుమార్, కోశాధికారిగా కొక్కొండ రాజ్‌గోపాల్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు వనమాల సత్యం, అర్బన్ సలహాదారుడు తుకారాం, సిర్ప లక్ష్మీకాంతంలు ఎన్నికలను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతానని రాష్ట్రంలోనే నిజామాబాద్ కమిటీని ముందుం చుతామన్నారు.

పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి, నిజామాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో బాలికల, బాలురకు ఉపాధ్యాయ అధ్యాపకుల ఖాళీల్లో పార్ట్‌టైమ్ ప్రాతిపదికన పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా సమన్వయ అధికారి మాధవిలత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ కలిగి కనీసం ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలని అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలతో ఈనెల 26 నుంచి 28 వరకు ధర్మారం(బి) గురుకుల పాఠశాల లేదా కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపల్ మాధవిలత ఒక ప్రకటనలో కోరారు. మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని మెరిట్, డెమో ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుందని డెమో తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. అభ్యర్థులు తమ ఫోన్ నెంబర్లను దరఖాస్తుల్లో పేర్కొనాలని ఆమె కోరారు.

నేడు డిచ్‌పల్లికి కేంద్ర బృందం రాక

డిచ్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నడిపల్లి, ఘన్‌పూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించేందుకు కేంద్ర బృందం సభ్యులు ఉదయం 11 గంట లకు రానున్నట్లు మండల అభివృద్ధి అధికారి భూక్య లింగం నాయక్ తెలి పారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలిస్తారని ఆయన తెలిపారు. ఈ బృందానికి చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించాలని ఆయన కోరారు.

రైల్వే స్టేషన్‌లో ప్రపంచ పర్యావరణంపై అవగాహన దినోత్సవం



ప్రయాణికులకు స్టీల్ బాటిల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణంపై అవగాహన దినో త్సవం కార్యక్రమంలో భాగంగా దక్షిణమధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌లోని నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం ప్రపంచ పర్యావ రణంపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యాధికారిణి దీప ఆధ్వర్యంలో నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం, పర్యావరణంపై వాటి దుష్ప్రభావం మీద ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ బాటిల్‌లో నీటిని వినియోగించడం ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణికులకు స్టీల్ వాటర్ బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని దీప, హెల్త్ ఇన్స్‌పెక్టర్ ప్రేమ్‌సాగర్, స్టేషన్ మేనేజర్ సదాశివుడు, కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ చంద్రశేఖర్, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపూర్వం.. విద్యార్థుల సమ్మేళనం



ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ధర్పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): 2007-08 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా జరిగింది. ఆదివారం గ్రామంలోని పద్మశాలి సంఘ భవనంలో ప్రగతి విద్యాలయానికి చెందిన పూర్వ ఎస్సెస్సీ విద్యార్థులు ఒక్కచోటికి చేరుకొని ఆనందంగా గడిపారు. పాఠశాలలో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆనం దంగా గడిపారు. ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దాదాపు 18 సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసు కోవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తమ బాగోగులు చర్చించుకొని చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

వాకింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

● రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



చంద్రదేవ్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్

వేల్పూర్, మే 25(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీరోజు ప్రతీఒక్కరు వాకింగ్, రన్నింగ్ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. 21 రోజులుగా 21 కిలో మీటర్లు రన్నింగ్ ఆఫ్ మారథన్‌ల చాలెంజ్‌ను విజయవంతంగా పూర్తిచేసు కున్న వేల్పూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు నందిపేట చంద్రదేవ్‌ను ఆదివారం వేల్పూర్ రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్వేష్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది శారీరక శ్రమకు దూరం కావడం వల్ల పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని ఇవి ప్రతీ ఒక్కరు గమనించి శారీరక శ్రమ కలిగించేందుకు ప్రతీరోజు వాకింగ్ తప్పనిసరి చేస్తూ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. చంద్రదేవ్ ప్రతీ 5 రోజులు 5 కిలో మీటర్లు, ప్రతీ పదిరోజులు 10 కిలోమీటర్లు, ప్రతీ 15 రోజులు 15 కిలోమీటర్ల చొప్పున ప్రతీ 21 రోజులు 21 కిలో మీటర్ల చొప్పున రన్నింగ్ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ తీగెల మోహన్, మాజీ మండల ఉపాధ్యక్షుడు రేగుల్ల రాములు, మాజీ ఎంపీటీసీ సుంకరి రాము, వేల్పూర్ రన్నర్స్ సభ్యులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

నిజామాబాద్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కంఠేశ్వర్ వద్ద మద్యం మత్తులో వ్యక్తి వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ పోలీసులపై దాడి చేయడంతో పాటు రోడ్డుపై పడుకొని హంగామా చేశాడు. కంఠేశ్వర్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నగరానికి చెందిన గౌతమ్‌రెడ్డి మద్యం తాగి బైక్ నడుపుతూ దొరికాడు. బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేయడానికి యత్నించగా ట్రాఫిక్ పోలీసులపై దాడి చేశాడు. దీంతో కానిస్టేబుల్ శేఖర్ బాబు కంటికి గాయం అయింది. అంతేగాకుండా మత్తులో ఉన్న గౌతమ్‌రెడ్డి రోడ్డుపై పడుకొని హంగామా చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కల్వర్టులు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ఆర్మూర్ టౌన్, మే 25(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో కల్వర్టులు నిర్మించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి ఆదివారం కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. కాలనీలలో తారు రోడ్డు ఎత్తుగా ఉండడంతో సరైన కల్వర్టు లేక వరదనీరు ఇండ్లలోకి చేరుతున్నయని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే కమీషనర్ రాజుతో మాట్లాడి కల్వర్టు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్; జాగిర్యాల్ శ్రీనివాస్, మందుల బాలు, భాశెట్టి రాజ్‌కుమార్, కాలనీవాసులు నాయిని భాస్కర్, వెంకట్‌నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరాగ్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలి

● సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి దాసు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి దాసు

ధర్పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కరాగ్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలను పరిష్క రించకుండా ప్రజా ఉద్యమకారులను భూటకపు ఎన్‌కౌంటర్లతో హత్యలు చేయడం దుర్మార్గం అని ఆయన అన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ప్రకృతి, కనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే రహస్య ఒప్పందం చేసుకొని కరాగ్ ఆపరేషన్ పేరుతో ఆదివాసీలను, మావోయిస్టులను కిరాతకంగా చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారాన్ని అధిష్టించిన ప్రధాని, హోంమంత్రి చట్టాన్ని తుంగలో తొక్కి కక్షసాధింపులతో వెంటాడి వేటాడి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు కేశవరావును హత్య చేసినంత మాత్రాన ప్రతిఘటన ఉద్యమాలు ఆగిపోవన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాల న్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక పోవడం వల్ల అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దయ్యిందని ఇప్పటికైనా వెంటనే వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్, పోశెట్టి, భూమేష్, హుస్సేన్, పెద్దన్న, ఎల్లన్న, నర్సాగౌడ్, సంజీవ్, మహ్మద్, గంగాధర్, సాయన్న, మనెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కమనీయం.. శంభులింగేశ్వరుడి కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): శంభో శంకర హర హర మహాదేవ శంభులింగేశ్వర నమోస్తుతే అంటూ భక్తులు శంభు లింగేశ్వరుని నామస్మరణలతో శంభులింగేశ్వర ఆలయం మారుమోగింది. వేద పండితుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల శివనామస్మరణలతో శంభులింగేశ్వరుని కల్యాణం కమనీయంగా సాగింది. ఆదివారం వైశాఖ మాసశివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివపార్వతుల విగ్రహాలను ఉంచి వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు దేవశర్మ కల్యాణ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. వేదపండితులు కల్యాణంలో ముఖ్య ఘట్టాల మంత్రాలు పఠించగా అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణ తంతును జరిపారు. అనంతరం భక్తులు శివపార్వతులను దర్శించుకొని ఓడిబియ్యం, మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పశుపతి శర్మ, ఉమామహేశ్వర శర్మ, ఆలయ ఈవో రాములు, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా రఘునాథ ఆలయంలో రామ రక్షాస్తోత్ర పారాయణం



పారాయణం చేస్తున్న వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

నిజామాబాద్ కల్చరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న త్రివిధ దళాల సైనికుల కుటుంబాలు క్షేమంగా ఉండాలని లోక కల్యాణం కోరుకుంటూ ఖిల్లా రఘునాథ ఆలయంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాహ్మణ ప్రతినిధుల ఆధ్వర్యంలో రామ రక్షా స్తోత్ర పారాయణం చేశారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో బ్రాహ్మణ ప్రతినిధులు లోక కల్యాణం కోరుకుంటూ త్రివిధ దళాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటూ శ్రీరామరక్ష స్తోత్ర పారాయణంతో పాటు కాలభైరవ అష్టకం, హనుమాన్ చాలీసా పారాయణం చేసి రాముడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ప్రమోద్ హర్గే, శ్రీనివాస్, దిగంబర్‌రావు, మనోహర్‌శాస్త్రీ, శశికాంత్ కులకర్ణి, చంద్రశేఖర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి ఆవు మృతి



కరెంటు వైర్లు తగిలి మరణించిన ఆవు

సిరికొండ మే 25 (ఆంధ్రజ్యోతి) సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామ శివారులో విద్యుత్‌వైర్లు తగిలి ఆవు మరణించింది. సర్పెల్లి తండాకు చెందిన మాలవత్ బల్‌రాంకు చెందిన ఆవులు మేత కోసం పెద్దవాల్గొట్ గ్రామ శివారులో గల మామిడికుంట వైపు తీసుకెళ్లారు. శనివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. అవు వైపు వెళ్లిన ఆవుకు వైర్లు తగిలి అక్కడిక్కడే మరణించినట్లు బాల్‌రాం తెలి పారు. ఆవు మరణించడం వల్ల తాను ఆర్థికంగా నష్టపోయానని బాధితు డు చెప్పాడు. విద్యుత్ శాఖ అధికారులు తనను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారిపై రెండు లారీల ఢీ

● భారీగా నిలిచిన ట్రాఫిక్

డిచ్‌పల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి జాతీయ రహదారి 44వ నెంబర్ దేవ్‌పల్లి వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని భారీగా ట్రాఫిక్ స్థంభించింది. స్థానికులు, పోలీసులు వెంటనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించడంతో గంట తర్వాత వాహనాలకు ఇబ్బందులు దూరమయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించారు. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో లారీ డ్రైవర్లు, క్లీనర్లు ప్రాణాలతో బయటపడ్డారు. డిచ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఢీకొన్న లారీలు

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.130	రూ.240	రూ. 260
వెన్‌కాబ్(కిలో)	రూ.140	రూ.250	రూ. 270

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97,200	రూ.89,700	రూ.1025

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (10.05, 4.20, 10.35)
: సింగిల్ (1.35, 7.50)
స్క్రీన్-2 : లిలో అండ్ స్టిచ్ (3డి తెలుగు) (11.30, 2.00)
: ఏఎస్ (4.30, 10.20)
: ఒక బృందావనం (7.40)
స్క్రీన్-3 : బూల్ చౌక్ మాఫ్ (హిందీ) (11.35, 8.00, 10.40)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (2.15)
: హిట్-3 (4.45)
స్క్రీన్-4 : వీరరాజు 1991 (11.00)
: వర్షం (రీరిలీజ్) (1.40)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (5.00, 10.10)
: శుభం (7.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఏఎస్ (1.30, 7.35)
: మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (4.30, 10.30)
స్క్రీన్-2: ఒక బృందావనం (11.00)
: సింగిల్ (1.30, 5.00, 7.30, 10.30)
స్క్రీన్-3 : లిలో అండ్ స్టిచ్ (ఇంగ్లీష్ 3డి) (1.30, 7.30)
: ఒక బృందావనం (4.30, 10.20)

లలితామహాల్ : వర్షం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఏఎస్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్